ప్రజాశక్తి

గురువారం 09 మే 2024 | 8 పేజీలు



కర్నూలు

నంద్యాల

సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని సన్మానిస్తున్న స్థానికులు

సిపిఎం అభ్యర్థికి అపూర్వ ఆదరణ

- పూలమాలలతో స్వాగతించిన ముజఫర్ నగర్ ప్రజలు
- ప్రచారంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు బుధవారం ప్రచారంలో అపూర్వ ఆదరణ లభించింది. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. కళాకారుల డప్పుల ధరువు, ప్రజల ఆదరణ విజయోత్సవ ర్యాలీని తలపించింది. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు 32వ వార్డు ముజఫర్ నగర్‌లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతూ ముజఫర్ నగర్, సుందరయ్య నగర్, గంగావతి నగర్, గోవర్ధన్ నగర్, అయ్యప్ప నగర్, ఫరూక్ నగర్లలో భారీగా కార్యకర్తలతో ప్రచారం చేశారు. నాయకులకు పూలమాలతో స్వాగతిస్తూ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించుకుంటామని, ఈ అవకాశాన్ని వదులుకోమని కాలనీవాసులు తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, సిపిఎం పాణ్యం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ ముజఫర్ నగర్ ప్రజలకు మాకు ఎంతో దగ్గర సంబంధం ఉందన్నారు. ఎంతో ఆదరణతో స్వాగతం పలికారని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగా ముజఫర్ నగర్‌లో రోడ్లు అంగన్వాడీ సెంటర్లు కమ్యూనిటీ హాల్, స్కూళ్లు, ఇళ్ల స్థలాలు, మంచి నీటి ట్యాంకులు నిర్మించామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా వైసిపి, టిడిపి ఏమాత్రం అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. కుటుంబాలు పెరిగి ఇళ్లస్థలాలు లేక అనేక మంది ఇబ్బంది పడుతున్న సమయంలో గఫూర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పందిపాడు

వార్త 3లో

ప్రచార జోరు

- తారా స్థాయికి అభ్యర్థుల ప్రచారం
- కుటుంబ మొత్తం అదే పనిలో

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అభ్యర్థుల ప్రచారం జోరందుకుంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రచారం తారా స్థాయికి చేరింది. కుటుంబం మొత్తం గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు... పార్టీల పరియింపులతో పాటు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఆయా పార్టీల అధినేతల పర్యటనల వేగం పెరిగింది. గెలుపుకోసం వైసిపి, టిడిపి నేతలు అనేక తంటాలు పడుతున్నారు. డబ్బు, మద్యం ఎర వేయడం మొదలైంది.

ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నికల వేడి పెరిగింది. అభ్యర్థుల ప్రచారం తారా సాయికి చేరుకుంది. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆయా పార్టీ నాయకులు గ్రామాల్లో ఇంటింటా ప్రచారంలో మునిగితేలుతున్నారు. కర్నూలు పార్లమెంట్‌కు టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, వైసిపి అభ్యర్థి బివై.రామయ్య, కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కర్నూలు అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి టిజి భరత్, వైసిపి అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్, కాంగ్రెస్ అభ్యర్థి జిలానీ బాషా పోటా పోటీ ప్రచారం నిర్వహిస్తూ తమదే గెలుపుఅనే ధీమాలో ఎవరికి వారు ఉన్నారు. కోడుమూరు అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కాంగ్రెస్ అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమదే విజయం అంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి, వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక, కాంగ్రెస్ అభ్యర్థి ఖాసిం వలీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమదే విజయం అని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి నల్లగౌని రాఘవేంద్రరెడ్డి, వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ రాజు ఎవరికి వారు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. పత్తికొండ అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి కెఇ శ్యాం కుమార్, వైసిపి అభ్యర్థి కంగాటి శ్రీదేవి ఎవరికి వారు ప్రచారంలో దూసుకుపోతున్నారు. టిడిపి, వైసిపికి ధీటుగా ఇండియా వేదిక అభ్యర్థి ప్రచారం నిర్వహిస్తున్నారు.

కలివిడి లేని కూటమి ...

కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో కలివిడి కరువైంది. ఆయా పార్టీల నాయకులు ఇతర పార్టీల నాయకులను కలుపుకుని వెళ్లడం లేదని అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆదోనిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, వైసిపి తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ తరపున రమేష్ యాదవ్ బరిలో ఉన్నారు. బిజెపి అభ్యర్థి పార్థసారధి టిడిపి నాయకులను కలుపుకుని పోవడంలో విఫలమయ్యారని టిడిపి నేతల నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆలూరు అసెంబ్లీకి టిడిపి నుంచి బి.వీరభద్రగౌడ్, వైసిపి నుంచి బుసినే విరూపాక్షి, కాంగ్రెస్ నుంచి అరికట్ల నవీన్ కిషోర్ బరిలో ఉన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంఛార్జిగా ఉన్న కోట్ల సుజాతమ్మకు బదులు ఆమె భర్త కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డికి నంద్యాల జిల్లా డోన్ టికెట్ కేటాయించారు. ప్రస్తుతం సుజాతమ్మ గ్రూపును కలుపుకొని పోవడంలో వీరభద్రగౌడ్ విఫలమయ్యారని టిడిపి నేతల్లోనే అసహనం వ్యక్తం అవుతోంది.

నంద్యాల పార్లమెంట్‌లో టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి, వైసిపి అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి జెంగిటి లక్ష్మినరసింహాయాదవ్ ఎవరికి వారు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. తమదే విజయం అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, వైసిపి అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి ప్రచారంలో ఎవరికి వారు

వార్త 3లో

నష్టాల వాన

- పిడుగుపాటుకు గొర్రెల కాపరి, గొర్రెలు, దూడలు మృతి
- నేలపాలైన అరటి, బొప్పాయి

ప్రజాశక్తి- విలేకరులు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి జోరువాన కురిసింది. వాన పలు ప్రాంతాల్లో నష్టాన్ని మిగిల్చింది. కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొల్ల మద్దిలేటి (38) పిడుగు పడి మృతి చెందారు. బండి ఆత్మకూరు సమీపంలో గొర్రెలు కాస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మహానంది మండలంలో వర్షానికి 750 ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లింది. గడివేముల మండలం పెసరవాయి గ్రామ శివారులో వెంకటేశ్వర స్వామి గుడి పక్కన మంగళవారం రాత్రి పిడుగు పడి 40 గొర్రెలు మృతి చెందాయి. పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి గ్రామంలో తాటిచెట్టుపై పిడుగు పడింది. నందికొట్కూరు మండలం మల్లెల గ్రామంలో పిడుగుపడి రెండు కోడె దూడలు మృతిచెందాయి.

మహానంది మండలంలో మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు వీచిన బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి అరటి, బొప్పాయి తోటలు నేలపాలయ్యాయి. మండల కేంద్రం ఎం.తిమ్మాపురం, బుక్కాపురం, గాజులపల్లె గ్రామాల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలో పలు గ్రామాలకు చెందిన రైతుల తోటలు దాదాపు వెయ్యి ఎకరాల్లో నష్టం వాటిల్లింది. దాదాపు రూ.10 కోట్లు ఆర్థికంగా నష్టపోయినట్లు బాధిత రైతులు తెలుపుతున్నారు. నంద్యాల ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ ప్రాథమిక సమాచారం మేరకు... సుమారు 760 ఎకరాల్లో నేల వాలడంతో ఎకరాకు రూ.లక్ష ఆర్థిక నష్టం వాటిల్లిందని, ఈ ప్రకారం రూ.7.60 కోట్లు ఆర్థికంగా నష్టపోయారు. ఎం.తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతులు పెద్ద శ్రీనివాసులు ఐదెకరాలు, వంగల శివ శంకర రెడ్డి మూడెకరాలు, ఫిజియోథెరపీ డాక్టర్ వంగల సర్వేశ్వర్ రెడ్డి మూడెకరాలు, పగడాల ప్రసాదం రెండెకరాలు, పాణ్యం అశోక్ మూడెకరాలు, అనిశెట్టి లక్ష్మీనారాయణ రెండెకరాలు, అనిశెట్టి రాముడు రెండెకరాలు, బుక్కాపురం గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ పదెకరాలు, గోపవరం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఆరెకరాలు, బత్తుల సుబ్బరాయుడు 5 ఎకరాలు, వెంకటసుబ్బయ్య రెండెకరాలు ఇలా ఎంతోమంది ఎకరాల కొద్దీ అరటి తోటలను నష్టపోయారు.

మహానందిలో నేలకొరిగిన అరటి తోట

750 ఎకరాల్లో అరటి పంట నష్టం

- మహానంది మండలం ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్

మహానంది మండలంలో కురిసిన వర్షానికి 750 ఎకరాల్లో అరటి పంటకు నష్టం జరిగినట్లు మహానంది మండలం ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ బుధవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాల్లో అరటి రైతుల పంట పొలాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేశామని తెలిపారు. పూర్తిగా నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. మండలంలో వీచిన బలమైన ఈదురు

వార్త 3లో

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 13న సజావుగా ఎన్నికలు నిర్వహించేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో నిర్దేశించిన కనీస మౌలిక వసతుల ఏర్పాటు చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకం, తగినంత పోలీసు బలగాలను నియమించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేలా తగిన చర్యలను తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న 2204 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించబడిన కనీస వసతులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం నీటి సౌకర్యంతో కూడిన రెండు టాయిలెట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ర్యాంప్స్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున తాగునీరు, టేబుల్స్, చైర్స్‌తో పాటు షెడ్స్, బ్యారికేడింగ్ సౌకర్యం కల్పించామన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో రాంపులు ఏర్పాటు చేశామన్నారు. బ్రెయిలీ లిపితో కూడిన పోస్టల్ బ్యాలెట్‌ను నియోజకవర్గాలకు పంపమన్నారు. వీల్ చైర్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని, పూర్తిగా నడవలేని వారి వికలాంగుల కోసం రవాణా సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం వెలుపలి దృశ్యాలను వీక్షించడానికి ఇంకో కెమెరాను మొత్తం 2 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 2204 పోలింగ్ స్టేషన్లలో 4408 కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షిస్తున్నామన్నారు. పోలింగ్ పర్యవేక్షణకు 318 మంది మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించామన్నారు. మొబైల్ నెట్‌వర్క్ లేని చోట కమ్యూనికేషన్ కోసం శాటిలైట్ ఫోన్లను కూడా వినియోగించామన్నారు. జిల్లాలో 1866 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 338 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా తగిన పోలీసు బలగాలను కూడా మోహరించేందుకు కూడా చర్యలు తీసుకున్నామన్నారు.

ఉద్యోగులకు రవాణా సదుపాయం

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఈనెల 12న వారికి కేటాయించిన

వార్త 3లో

జగన్ అవినీతి పాలనతో రాష్ట్రం భ్రష్టు

- బస్తిపాటి నాగరాజు, బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కొత్త సీసాలో పాత నీరు పోసిన చందంగా వైసిపి మేనిఫెస్టో ఉందని కర్నూలు టిడిపి ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు జిల్లా గూడూరు మండలం చనుగొండ్ల, ఖానాపురం గ్రామాల్లో కోడుమూరు టిడిపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని విభజించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్నీ సర్వ నాశనం చేస్తే.. జగన్ ఈ ఐదేళ్ల నియంత పాలనతో రాష్ట్రాన్ని మరింత నాశనం చేసాడని ఆరోపించారు. రాష్ట్ర విభజన తరువాత అన్ని కోల్పోయి అనాథగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను , ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రబాబు తన విజనరీతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ తన విధ్వంస , అవినీతి పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడాని మండిపడ్డారు.. ఇక పేదలను ధనికులను చేసే విధంగా టిడిపి మ్యానిఫెస్టోను రూపొందిస్తే, వైకాపా మ్యానిఫెస్టో మాత్రం కొత్త బాటిల్‌లో పాత నీరు పోసినట్టు ఉందని విమర్శించారు. టిడిపి, వైసిపి మ్యానిఫెస్టోలను పక్క పక్కన పెడితే వైకాపా మ్యానిఫెస్టోను మురికి కాలువల్లో పాడేస్తారన్నారు. వైసిపి నాయకుల తమ జేబులు నింపుకున్నారే తప్పా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలను కూడా కలిపించలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైసిపి వార్డు మెంబర్‌కు కండువా వేస్తున్న మురళీ కృష్ణ

టిడిపి ,వైసిపిలను ఓడించండి

కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ -వైసిపి వార్డు మెంబర్ కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టిడిపి జనసేన వైసిపి పార్టీలను ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి పి మురళీకష్ణ పేర్కొన్నారు. బుధవారం కర్నూల్ మండల పరిధిలోని టీవీ9 నగర్ ఉల్చాల రేమట ప్రాంతాల్లో మురళీకష్ణ ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ పార్టీకి చెందిన స్థానిక వార్డు మెంబెర్ ఇసాక్ గారు,నాయకులు మౌలాలి,సలీం తదితరులు వైసీపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.వీరందరినీ మురళీకష్ణ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. అదే రీతిలో రాష్ట్రంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఎలాంటి న్యాయం చేయనటువంటి బిజెపికి ఓటు వేస్తే ప్రజలకు ఎలాంటి అభివద్ధి జరగదన్నారు. తెలుగుదేశం జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాంపుల్లయ్య యాదవ్ మరియు తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు అభివద్ధి ఫలాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు.

ఇవిఎం, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ బుధవారం నగర శివారులోని రాయలసీమ యూనివర్సిటీలో 2024 సార్వత్రిక ఎన్నికల ఇవిఎంల ల రిసెప్షన్ సెంటర్ , స్ట్రాంగ్ రూమ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఇంజనీరింగ్, ఆర్అండ్‌బి, డ్వామా , ఇరిగేషన్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు.

మొరను ఆలకించండి

స్మశాన స్థలం కోసం మొరపెట్టుకున్న పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండలానికి సంబంధించి పెద్దపాడు దగ్గర ఉన్న అయ్యవారి నాగలాపురంలో స్మశాన స్థలం లేక ఊరి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నాయకులు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా వైసిపి, టిడిపిలు ఈ స్మశాన స్థలం సమస్యను పరిష్కారం చేయలేదని గ్రామ ప్రజలు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని పార్టీలకు ఓటు అడిగే హక్కు ఎక్కడిదని వారన్నారు. గ్రామంలో బోర్లు వేస్తే ఉప్పునీరు తప్ప మంచినీరు రావటం లేదన్నారు. మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పెద్దపాడు నుండి అయ్యవారి నాగలాపురం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఎం పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని అయ్యవారి నాగలాపురంలో ఇంటింటి ప్రచారంలో సమస్యలను సిపిఎం దృష్టికి ప్రజలు తెచ్చారు. ప్రచారంలో సిపిఎం జిల్లా నాయకులు పి. గోవిందు, పెదపాడు సిపిఎం నాయకులు పట్టు మద్దిలేటి, గోపి, ఎర్రనాగరాజు, వేర్ హౌస్ మద్దిలేటి, మేస్త్రి నాగరాజు, గోవిందు, పరశురాముడు, శేఖర్, కొండలు, పాల్గొన్నారు.

FORMAT C-1
Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **GOONDLA MALLIKARJUNA,** S/o. G. Nemaliah, resident of H.No. 4-8-374/1, Srigiri Colony, Srisailam, Andhra Pradesh State, Pin code: 518101.
Name of Political Party : **National Mahasabha Party**
Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**
Name of the Constituency : **135, Srisailam Assembly Constituency**

I, **GOONDLA MALLIKARJUNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	F.I.R. No. 27/2018 Srisailam I Town Police Station	F.I.R. No. 588/2020 Balaji Nagar Police Station Nellore	Not Applicable
b)	Case No. with Name of the Court	C.C. No. 262/2018, Junior Civil Judge Court Atmakur	C.C. No. 304/2023 Junior Civil Judge Nellore	Not Applicable
c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)	323, 506(ii), 509 IPC	420, 406 IPC r/w 34 IPC	Not Applicable

Sd/ GOONDLA MALLIKARJUNA
135, Srisailam Assembly Constituency

చెన్నంపల్లిలో వజ్రం లభ్యం

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం, జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోనే చెన్నంపల్లి గ్రామంలో బుధవారం ఒక మహిళకు వజ్రం లభ్యమయింది.వర్షం కురుడంతో మహిళ తమ పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా ఆ మహిళలకు వజ్రం దొరికింది. దీంతో ఆ వజ్రాన్ని ఒక వ్యాపారస్తుడు రూ.4 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వర్షం రావడంతో అప్పుడే వజ్రాల వెతకడం ప్రారంభించారు.

FORMAT C-1
Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **Ramesh Salla, S/o. Bala Ankaiah Salla,** resident of D. No. 28/1491-A1, Vinayaka Nagar, Near Old Vijaya Bhanu Cotton Mill, Noonepalle, Nandyal Town and Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518501
Name of Political Party : **YUGA THULASI PARTY**
Name of Election : **AP Assembly Election 2024**
Name of the Constituency : **139, Nandyal Assembly Constituency**

I, **RAMESH SALLA,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool	Crime No. 79/2020	Fixing Trial Schedule	420, 506 r/w 34 IPC, 3(1)(r)(s), SC ST POA AMEND ACT-2015
2.	Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool	Crime No. 38/2021	Pending for appearance	420,354, 506 r/w 34 IPC, 3(1)(r)(s), SC ST POA AMEND ACT-2015, 3(2)(va) SC/ST (POA)

(B) Details about cases of conviction for criminal offences - NIL

Sd/- RAMESH SALLA
139, Nandyal Assembly Constituency

FORMAT C-1

Declaration about Criminal Cases

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **K.VENKATESWARLU** S/o.K.HANUMANTHAPPA Aged 62 years, resident of H.No.87-957-7. Telecom Nagar, Kallur (M), Kurnool District

Political Party : **JAATHIA CHETHI VRUTHULA IKYA VEDIKA PARTY (JCIP)**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **136 NANDIKOTKURU ASSEMBLY CONSTITUENCY**

I, **K.VENKATESWARLU** a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

(a)	(b)	(c)
FIR No. with name and address of Police Station concerned	Case No. with Name of the Court	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.)
FIR 74/2018/2018 of III Police Station. Adoni	CC No.780/2019 of senior civil Judge Adoni	498-A. 506 r/w 34 IPC. 3,4 DPA
D.V.C 3/2018 FIRST CLASS MAGISTRATE ADONI	3/2018 of Judicila I Class Magistrate, Adoni	DVC 2005

Sd/- K.VENKATESWARLU
136 NANDIKOTKURU ASSEMBLY CONSTITUENCY

ప్రచార జోరు

మొదటి పేజీ తరువాయి...

ముందుకు సాగుతున్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, వైసిపి అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బరగొడ్ల హుసేన్ బాషా బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో టిడిపి, వైసిపి మధ్య ప్రధాన పోటీ నెలకొననుంది. కాంగ్రెస్ అభ్యర్థి గట్టి పోటీ ఇవ్వనున్నారు. డోన్ అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, వైసిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్, కాంగ్రెస్ అభ్యర్థి మద్దిలేటి స్వామి ప్రచారంలో జోరుగా ముందుకు సాగుతున్నారు. బనగానపల్లె అసెంబ్లీకి టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి, వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, కాంగ్రెస్ తరపున గూటం పులయ్య అలియాస్ బాలు యాదవ్ బరిలో ఉన్నారు. టిడిపి, వైసిపి అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. నందికొట్కూరు అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్య, వైసిపి అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, కాంగ్రెస్ అభ్యర్థి తొగూరు ఆర్థర్ ప్రచారంలో ఎవరికి వారు ధీటుగా ముందుకు సాగుతున్నారు. శ్రీశైలం అసెంబీలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ ఇస్మాయిల్ పోటీ పడుతున్నారు. టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొననుండగా కాంగ్రెస్ అభ్యర్థి గట్టి పోటీ ఇవ్వనున్నారు.

జోరుగా సిపిఎం ప్రచారం

పాణ్యం నియోజకవర్గంలో వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి, టిడిపి తరపున గౌరు చరితా రెడ్డి, సిపిఎం తరపున డి.గౌస్ దేశాయ్ పోటీలో ఉన్నారు. పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గౌరు చరిత ఒక సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ ప్రచారం జోరుగా సాగుతోంది. కల్లూరు అర్బన్‌లోని వార్డులతో పాటు కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కల్లూరు అర్బన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలని ప్రచారంలో డిమాండ్ చేస్తున్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో ఫార్మా, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెబుతున్నారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించాలని, హంద్రీనీవాను వెడల్పు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, సోలార్ ప్లాంట్, ఎపిఐఐసి కోసం భూములిచ్చిన వారికి నష్టపరిహారం రాలేదు. ఆ పరిహారం కోసం కృషి చేస్తామని చెబుతున్నారు.

సిపిఎం అభ్యర్థికి అపూర్వ ఆదరణ

మొదటి పేజీ తరువాయి...

దగ్గర 2500 మందికి స్థలాలు, కొన్ని ఇల్ల పట్టాలు ఇచ్చారన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఇంతవరకు ఇళ్ల నిర్మాణం పూర్తికి బిల్లులు తేవడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. నీళ్లు రోజు విడిచి రోజు వస్తున్నాయని రోజు మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి ప్రస్తుత పాలకులకు లేదని తెలిపారు. ప్రజలు ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార ప్రదర్శన వెంట ప్రజానాట్యమండలి కళాకారులు డప్పుల దళం ముందుండి ప్రజలను చైతన్య పరిచారు. సిపిఎం నగర కార్యదర్శులు టి.రాముడు, ఎం.రాజశేఖర్, నాయకులు సాయిబాబా, కె సుధాకరప్ప , వెంకట్రాముడు, ఎంసి ఆనందు, దావీదు, కె ప్రభాకర్, బి అయ్యస్వామి, విజయ్, చిన్న శ్రావణ్, సురేష్, భీసన్న, వెంకటేశ్వర్లు, కుమార్, ఐద్వా నాయకులు జి.ధనలక్ష్మి, దానమ్మ, శారదమ్మ ,ఈశ్వరమ్మ , సువార్త, మహిళలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన

మొదటి పేజీ తరువాయి...

నియోజకవర్గాలకు ఆర్‌టిసి బస్సుల ద్వారా రవాణా సదుపాయం కల్పించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నుండి పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలకు వెళ్లేందుకు 12న ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు సుమారు 90 బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుండి కర్నూలుకు చేరుకునేందుకు ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు సుమారు 30 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం

ఎన్నికల విధుల నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు గురువారం కూడా అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కలిగిన ఉద్యోగస్తులందరూ నేరుగా ఫెసిలిటేషన్ కేంద్రాల్లోకి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

టిడిపిలోకి వైసిపి కుటుంబాలు

దేవనకొండ : మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన 40 వైసిపి ఎరుకల కుటుంబాలు టిడిపిలో చేరాయి. బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కు మద్దతుగా టిడిపి నాయకులు నాగేష్, లతీఫ్, తిమ్మప్ప, చిన్న రాముడు, చిన్న వెంకప్ప, రామానాయుడు, రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కురువ నాగరాజు, వీరభద్ర గౌడను గెలిపించాలని కోరారు.

FORMAT C-1
Declaration about Criminal Cases
(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **KATEPOGU JAYANNA,** S/o. K. Nagaseshulu, resident of H.No. 25-150G/20, ABM Palem, Indira Nagar, **NANDIKOTKUR,** Nandyal Dist. Andhra Pradesh State,
Name of Political Party : **INDEPENDENT**
Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**
Name of the Constituency : **136, Nandikotkur Assembly Constituency (SC)**

I, **KATEPOGU JAYANNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	**FIR No. with name and address of Police Station concerned**	**Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS**	**Not Applicable**	**Not Applicable**
b)	**Case No. with Name of the Court**	**Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur**	**Not Applicable**	**Not Applicable**
c)	**Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)**	**Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur**	**Not Applicable**	**Not Applicable**
d)	**Brief description of offence**	**Hurt Case, Liquor Case,**	**Not Applicable**	**Not Applicable**

Sd/ KATEPOGU JAYANNA
136, Nandikotkur Assembly Constituency (SC)

నష్టాల వాన

మొదటి పేజీ తరువాయి...

గాలులతో విద్యుత్ శాఖ సుమారు రూ.10 లక్షల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు విద్యుత్ శాఖ ఎఇ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మసీదుపురం, బొల్లవరం తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు పడిపోయాయని చెప్పారు.

పిడుగు పడి 40 గొర్రెలు మృతి

గడివేముల మండలం పెసరవాయి గ్రామ శివారులో వెంకటేశ్వర స్వామి గుడి పక్కన మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పిడుగు పడి 40 గొర్రెలు మృతి చెందాయి. బాధితులు ఓర్వకల్లు మండలం శకునాల గ్రామం ఎర్రమలకు చెందిన 25 గొర్రెలు, శీలన్నకు చెందిన 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా నాయకులు రత్నమయ్య, మండల నాయకులు చంద్రబాబు, డేవిడ్‌లు బుధవారం మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. గొర్రెల కాపరులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి గొర్రెల పెంపకందారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పిడుగు పడి రెండు కోడెదూడలు మృతి

నందికొట్కూరు (టౌన్) మండలం మల్యాల గ్రామంలో వడ్డే నారాయణ ఇంటి ముందు చెట్టుపై మంగళవారం రాత్రి పిడుగు పడడంతో చెట్టుకు కట్టి వేసిన రెండు కోడెదూడలు మృతి చెందాయి. దాదాపు రూ.1.20 లక్షలు నష్టం వాటిల్లింది. ఎంతో ప్రేమగా పెంచుకున్న కోడె దూడలు మృత్యువాత పడడంతో రైతు బాధ వర్ణనాతీతం.

ముచ్చుమర్రిలో తాటిచెట్టుపై పిడుగు

పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి గ్రామంలో తాటిచెట్టుపై పిడుగు పడింది. పిడుగుపాటుతో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుచుకున్నారు. గత నెల నుంచి ఎండలు అధికంగా కావడంతో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వర్షానికి వాతావరణం కొంతమేరకు చల్లబడడంతో ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగింది. మండలంలో 12.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

కొత్తపల్లి : పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన బండిఆత్మకూరు మండలంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన గొల్ల మద్దిలేటి (38) గొర్రెలను మేపుకుంటూ కుటుంబ జీవనం సాగించేవారు. స్వగ్రామంలో నీటి వసతి లేకపోవడంతో తనతో పాటు మరి కొందరు గొర్రెల కాపరులతో కలిసి బండిఆత్మకూరుకు వెళ్లి గొర్రెలు మేపుకుంటున్నారు. బండి ఆత్మకూరు సమీపంలో పొలంలో ఏర్పాటు చేసుకున్న గొర్రెల స్థావరంపై పిడుగు పడింది. అక్కడే మద్దిలేటి అక్కడిక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలి

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- చెన్నప్ప, బసవ ప్రభు

ప్రజాశక్తి - కౌతాళం

ఇచ్చిన మాటపై నిలబడి అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలని వైసిపి హాల్వి నాయకులు చెన్నప్ప ధని, బసవ ప్రభు, సిద్ధన్న గౌడ్, దర్గా సాధిక్ కోరారు. బుధవారం హాల్వి గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాల నాగిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గం రైతులకు ఐదు లిఫ్ట్ ఇరిగేషన్లు తీసుకొచ్చి వ్యవసాయ రంగ అభివృద్ధి కి కృషి చేసిన నాయకుడు బాలనాగి రెడ్డి అని తెలిపారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

మండలంలోని హాల్వి గ్రామానికి చెందిన గద్వాల్ చక్రపాణితోపాటు మరి కొంతమంది వైసిపిలో చేరారు. రంగస్వామి, పంప, హుస్సేని, మహేష్ పాల్గొన్నారు.

బాల నాగిరెడ్డి.. అందరివాడు : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోరుకునే అందరివాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి అని కుంభాలనూర్ వైసిపి నాయకులు బుచ్చి రాయుడు, అనిల్ కుమార్ చక్రవర్తి, రాజశేఖర్, సతీష్, సిహెచ్.రామారావు తెలిపారు. కుంభాలనూరు క్యాంపులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడానికి బాలనాగిరెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. అభివృద్ధి చేసే బాలనాగిరెడ్డిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసిపి నాయకులు మల్లేష్, నరసింహులు, రాంబాబు, వెంకటేశ్వరరావు, సిహెచ్.ఎంకన్న, నారయ్య, సూరిబాబు, సందీప్, సూర్యనారాయణ, సూర్యారావు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

CHANGE OF NAME

I, Maramreddy Prathyusha (Old Name) D/O Maramreddy Janardhan Reddy, H.No:1-6-60, Vaddegeri Street, Near Ammavarisala, Allagadda, Nandyal District, A.P 518543. Hereby, State that I have changed my name From Maramreddy Prathyusha (Old Name) to Siddamreddy Parimala Prathyusha (New Name) and I now known as Siddamreddy Parimala Prathyusha W/o Siddamreddy Sreedhar Reddy.

పాస్‌పోర్టు పోయినది

యం.హలీమ్‌ఖాన్ తండ్రి లేటు యం.అహమ్మద్దుల్లాఖాన్, ఇంటి.నెం.43-116,రోడ్డు నెం-5, యన్, ఆర్.పేట, కర్నూలు అను నేను 1991 సంవత్సరంలో పాస్‌పోర్టు తీసుకున్నాను. 2019 డిసెంబర్ నెలలో నా హిరో హొండా మోటర్ వాహనం నెం.ఎ.పి.21బి.సి 1145లో కర్నూలు పాతబస్టాండ్‌కు పోవుచుండగా పడిపోయినది. నా పాస్‌పోర్టు రెఫరెన్స్ నెం. న్ణఖ14533391పాత ఫైల్ నెం.7/145333/91 కావున దయఉంచి నా పాస్‌పోర్టు ఎవరికైన దొరకిచో నాకు క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరని ప్రార్థిస్తూన్నాను.

యం.హలీమ్‌ఖాన్
తండ్రి లేటు యం.అహమ్మద్దుల్లాఖాన్
ఇంటి.నెం.43-116,
రోడ్డు నెం-5,యన్,ఆర్.పేట,కర్నూలు.
సెల్ నెం.9347981940

IN THE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KURNOOL.
O.S. No. 1312/2023
Sambaraja. Bramaramba .... వాది
V/s.
1) B. Satyanarayanamma W/o B.Mohandas 73 ys, Hindu, house-wife, H No. 36-108A, Kummaristreat, Kurnool.
2) B. Mohandas, S/o. Bonthala, Balaiah, 76ys, Hindu, H.No. 36/108A, Kummari street, Kurnool.
3) Shaik. Eklar basha to shaik Ibrahim, muslim, H.No. 5/109, Lathif Larbali Darga Street, Kurnool.
4) Shaik. Subham S/o. Hussain Miah, muslim, H.No.1-270-G-2B, Gareeb Nagar, I Town, Kurnool. ... ప్రతివాదులు

SUMMONS TO DEFENDENTS

వాది మీ పై దావా దాఖలు చేసి తనను ఆస్థిపై హక్కుదారునిగా చేయమని కోరుతూ పై దావా దాఖలు చేసి ఉన్నది. మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 4-7-2024వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 4-7-2024
(BY ORDER OF THE COURT)
T. ESWAR BABU
Advocate for plaintiff
Cell: 94402 91045

అల్వకొండ మాజీ సర్పంచి టిడిపిలో చేరిక

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న మాజీ సర్పంచి అరికట్ల వేణుగోపాల్ రెడ్డి తదితరులు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సంజామల మండలం అల్వకొండ గ్రామానికి చెందిన వైసిపి మాజీ సర్పంచి, వైసిపి బూత్ కన్వీనర్లు టీడీపీలో బుధవారం చేరారు. టిడిపిలో చేరిన అల్వకొండ గ్రామానికి చెందిన చిన్నబాబు ఆధ్వర్యంలో వైసిపి మాజీ సర్పంచ్ అరికట్ల వేణుగోపాల్ రెడ్డి, వైసిపి బూత్ కన్వీనర్ అబ్దుల్ రహీం, నాయకులు నరసయ్య, రామయ్యలకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అరాచక పాలనకు స్వస్తి పలకండి : టిడిపి

అవుకు : రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి వైసిపి పాలనకు స్వస్తి పలకాలని టిడిపి నాయకులు గూడాల సోదరులు మురళీధర రెడ్డి, ప్రతాపరెడ్డిలు ప్రజలను కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల గెలుపు కోసం కొండమీది గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారని, తప్పకుండా టిడిపి అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న గూడాల సోదరులు

టిడిపి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

టిడిపి గెలుపునకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని, టిడిపి గెలవడం ద్వారానే గ్రామాల అభివృద్ధి, పంటలకు సాగునీరు సాధ్యమవుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని సిద్దేపల్లె. పెద్ద అనంతపురం. ముస్టేపల్లె. బాపనంతపురం. వడ్ల రామాపురం. కొటాల చెరువు. కురుకుంద గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గత టిడిపి పాలనలో వేసిన రోడ్లు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ఉన్నాయని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నప్పటికీ సాగునీరు అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు, తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిద్దాపురం చెరువుకు ప్రత్యేక తూమును ఏర్పాటు చేసి ఆరు గ్రామాలలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. గ్రామాల సమస్యలు తనకు తెలుసునని, టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం

- కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భారతదేశంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని, దానిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కర్నూలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పిజి. రాంపుల్లయ్య యాదవ్ తెలిపారు. బుధవారం ఉదయం ప్రకాష్ నగర్, రోజా , ఎన్ఆర్ పేట, కొత్తపేట వార్డుల్లో రాం పుల్లయ్య యాదవ్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నాక ప్రత్యేక హోదా రాయలసీమకు ప్యాకేజీ ఇవ్వకుండా బిజెపి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరగవలసిన న్యాయం జరగలేదన్నారు. వైసిపితో కాంగ్రెస్ జతకట్టిందని మోడీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపితో జత కట్టిందే బిజెపి అని అందుకే పార్లమెంటులో ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు వైసిపి మద్దతు ఇచ్చిందని తెలిపారు. కేంద్రం నిధులు ఇస్తే రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. ఎందుకు బిజెపి ప్రశ్నించలేదన్నారు. బిజెపి మాటలు ఎక్కువ అభివృద్ధిలో తక్కువ అని ఆయన విమర్శించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహులు యాదవ్, సత్యనారాయణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న రాం పుల్లయ్య యాదవ్

అభివృద్ధిని చూసి వైసిపికి ఓటు వేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల

గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఈ నెల 13న జరుగు ఎన్నికలలో వైసిపికి ఓటు వేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం సంజామలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజామలలోని వైయస్సార్ గృహాలు, రోడ్ల సమస్యను పరిష్కరించామని తెలిపారు. ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని,ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. సంజామల గ్రామ నాయకుడు గుండం సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణంలోని ఆంజనేయ స్వామి వీధి, చైతన్య హైస్కూల్ ఏరియాలలో వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ కాటసాని మేధా శ్రీరెడ్డి ఇంటింటికి వెళ్లి బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వైసిపిలో చేరిక :** పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో బుధవారం చేరారు. వైసిపిలో చేరిన పాతపాడు చాకలి సుబ్బరాయుడు, చాకలి నాగార్జున, చాకలి వెంకటయ్య, చాకలి జయ మద్దిలేటి, చాకలి రమణ, చాకలి మద్దిలేటి, చాకలి మధు, మద్రికుంట మహేష్, మధు కుమార్‌లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బెడదల చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర రెడ్డి, బెడదల రామ చంద్రారెడ్డి, జోలాపురం తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాదాసు పల్లె గ్రామానికి చెందిన శివయ్య టిడిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని మేధా శ్రీ రెడ్డి

సార్వత్రిక సమరం 2024

తండాల ప్రజలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం : బుగ్గన

ప్రజాశక్తి - ప్యాపిలి

డోన్ నియోజకవర్గంలోని తండాల ప్రజలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. సీతమ్మతండా, బుగ్గానిపల్లె తండా, అలేబాద్ తండాల ప్రజల ప్రేమాభిమానం మాటల్లో చెప్పలేనిదన్నారు. బుధవారం ప్యాపిలి మండలంలోని బూరుగుల, వంకమిట్టపల్లె, ఎరుకలవాడ, కౌలుపల్లె, సీతమ్మతండా ప్రాంతాల్లో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమాయక మహిళలను మభ్యపెట్టేలా కూటమి మేనిఫెస్టో ఉందన్నారు. ఆకర్షణతో ఓటేస్తే ఆపదలో పడినట్లేనని అన్నారు. డోన్‌లో అభివృద్ధి ఏది అని ప్రశ్నించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్, రోడ్లు, తాగు, సాగునీరు వంటి వసతులన్నీ ఏర్పాటు అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. రెండు గ్రూపులుగా మారి అమాయకులను చంపి, సామాన్యులపై కేసులు పెట్టి తర్వాత ఇద్దరు ఒక్కటవ్వడమా అభివృద్ధి అని ప్రశ్నించారు. ఇద్దరు కేకేల ఫ్యాక్షన్ కారణంగా ఒక్క బూరుగుల గ్రామంలోనే కన్నతల్లి వంటి సొంత ఊరును 20 కుటుంబాలు విడిచిపోయాయన్నారు. ఎన్నికలు పూర్తవగానే స్థానికేతరులంతా ప్యాకప్ అవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం రాగానే గోరుకల్లు నుంచి ఇంటింటికి తాగునీరిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తుది దశకు చేర్చామన్నారు. త్వరలోనే బిందెలు పట్టుకునే అవసరం లేకుండా కౌలుపల్లె, వంకమిట్టపల్లె, ఎరుకల వాడ వంటి మారుమూల గ్రామాలకు సైతం ఇంటింటికి నీరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ రెడ్డి, సర్పంచ్‌లు భువనేశ్వరి, రామలక్ష్మిబాయి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నరసింహారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మధుసూదన్, పెద్ద పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తులసి రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, అంకాల్ గారి సుబ్బారెడ్డి, సాలన్న, లక్ష్మీ రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన

అభివద్ధిని చూసి ఓటెయ్యండి: అనిరుద్దీన్ రెడ్డి

బేతంచెర్ల : డోన్ నియోజకవర్గంలో తన మామ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి యువ నాయకులు, మంత్రి బుగ్గన అల్లుడు అనిరుద్దీన్ రెడ్డి కోరారు. మండలంలోని రహిమాన్ పురం, నాగమళ్ళకుంట గ్రామాలలో సర్పంచ్ ప్రమీల శ్రీనాథ్ రెడ్డి, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ బీరేలి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డిని, ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచి ప్రమీల, శ్రీనాథ్ రెడ్డి, మాజీ మద్దిలేటి స్వామి చైర్మన్ బీరవోలు నాగేశ్వరరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పారిశ్రామికవేత్త, రంగాపురం జగన్ మోహన్ రెడ్డి, శ్రీను, సూర్య ప్రకాష్, రామిరెడ్డి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతారామ చంద్రుడు, పీవో భాస్కర్ రెడ్డి, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి ముస్లిం కుటుంబాలు : బేతంచర్ల పట్టణం ఆసర్‌పేట కు చెందిన 30 కుటుంబాల ముస్లిం యువకులు టిడిపిని వీడి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నివాసంలో మంత్రి సమక్షంలో వైసిపిలో చేరారు. ముస్లిం యువకులను మంత్రి బుగ్గన వైసిపి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి చేస్తాం.. ఆదరించండి : బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత బిడ్డని ఆశీర్వదించాలని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. బుధవారం పట్టణంలోని తేరు బజార్‌లో 1, 2, 3, 4వ వార్డులు, సంజీవ్ నగర్ దగ్గర 32, 33వ వార్డులు, ఎంఎస్ నగర్ దేవాలయం దగ్గర 31, 30వ వార్డుల్లో చేనేతల ఆత్మ గౌరవ గర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడారు. 1989లో చేనేతలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదని, మళ్లీ 34 ఏళ్ల తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేనేత ఆడబిడ్డనైన తనతను గెలిపించాలని, అసెంబ్లీలో చేనేతల సమస్యలపై గళమెత్తుతానని తెలిపారు. మాచాని సోమప్ప మాదిరిగా ఎమ్మిగనూరుకు సేవ చేసుకుంటానని చెప్పారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్, వైసిపి మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి పాల్గొన్నారు.

ఆడబిడ్డను ఆదరించి గెలిపించండి : బుట్టా రేణుక

గోనెగండ్ల : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో బీసీ ఆడ బిడ్డనైన తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకొచ్చానని, తనను ఆదరించి గెలిపించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. బుధవారం మండలంలోని లింగందిన్నె, గోనెగండ్ల గ్రామాల్లో రోడు షో ద్వారా ప్రచారం నిర్వహించారు. గంజిహళ్లి రోడ్డులోని వైసిపి కార్యాలయం నుంచి వైసిపి నాయకులు నాగేష్ నాయుడు, బందేనవాజ్, మన్సూర్, మురళీ నాయుడు, టి.కృష్ణమ నాయుడు, భాస్కర్ రెడ్డి, దొరబాబు నాయుడుతో వైఎస్ఆర్ సర్కిల్, బస్టాండ్ మీదుగా సంత బజారు వరకు రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. బీసీ మహిళనైన తనను ఎమ్మెల్యే బరిలో నిలపడమేనని అందుకు దానికి నిదర్శనమని చెప్పారు. పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతుల కోసం ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశామని తెలిపారు. గ్రామంలోనే ఎన్నో సౌకర్యాలను కల్పించి ప్రభుత్వ పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. అలాంటి పరిపాలనను తిరిగి పొందాలంటే, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. బగిలి రఫీ, పద్మనాభం, చికెన్ రాజా, కొండల ఖాసీం, బగిలి ఉస్మాన్, నదిముల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుట్టా రేణుక

మాట్లాడుతున్న బుట్టా రేణుక

టిడిపిని నమ్మితే భవిష్యత్తు చీకటే : గంగుల

ప్రజాశక్తి - రుద్రవరం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నాయకుల మాటలను నమ్మితే భవిష్యత్తు చీకటిమయం అవుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మందలూరు, నక్కలదిన్నె, చందలూరు, చిలకలూరు, యర్రగుడిదిన్నె, పేరూరు, మాచినేనిపల్లె, నాగిరెడ్డిపల్లె, కొండమాయ పల్లె, రుద్రవరం గ్రామాలలో ఎమ్మెల్యే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, పుటాలమ్మ క్షేత్రం చైర్మన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, భూమా కిషోర్ రెడ్డిలు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గండిశెట్టి తిమ్మయ్య, గంగుల విజయసింహారెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి

జగన్ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి

: వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - హాలహర్వి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. బుధవారం మండలంలోని కామినేహల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. పేదల సంక్షేమ కోసం రూ.లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్ రామిరెడ్డి, వైకుంఠం మల్లికార్జున, మసాలా పద్మజ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న విరుపాక్షి

గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదైతే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం చిరుతపల్లి, మల్లన్న హట్టి, కరణి, తిప్పలదొడ్డి, కౌతాళం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు చంద్రబాబు నాయుడు టికెట్ కేటాయించారని తెలిపారు. బీసీ వర్గం రాజకీయంగా అభివృద్ధి చెందే అవకాశం చంద్రబాబు నాయుడు కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. తాగు, సాగునీరు అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామానికీ సాగు, తాగునీటితో పాటు సిసి రోడ్లు వేస్తామని హామీఇచ్చారు. టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజును, టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డిని గెలిపించాలని కోరారు.

టిడిపికి మద్దతు ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

టిడిపికి ఎంఆర్‌పిఎస్ మద్దతు : ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి పూర్తి మద్దతు ఇస్తామని ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రకటించారు. కామవరం గ్రామానికి చెందిన దళితులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. చెన్న బసప్ప, సాయిబాబా, అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కొట్రేష్ గౌడ్, టిప్పు సుల్తాన్, సతీష్ నాయుడు, మల్లయ్య, బసవరాజ్, మల్లయ్య, రాజానందు, వీరేష్, స్టోర్ సిద్ధప్ప, జనసేన నాయకులు లక్ష్మన్న, రామాంజనేయులు, బిజెపి నాయకులు రామకృష్ణ, నబీ, హనుమంతు పాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన పాలకులు : రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

దశాబ్ద కాలంగా పాలించిన పాలకులు ఆదోని అభివృద్ధిని విస్మరించారని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని శంకర్ నగర్, కల్లుబావి, వైఎస్ఆర్ నగర్, సిఆర్ నగర్, భీమ్ రెడ్డి కాలనీ, క్రాంతి నగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కల్లుబావిలో సిపిఎం నాయకులు రమేష్ యాదవ్‌కు స్వాగతం పలికి పూలమాలతో సన్మానించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యేలుగా సాయి ప్రసాద్ రెడ్డి, మీనాక్షి నాయుడు మూడు పర్యాయాలు పాలించినా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పరిశ్రమలు మూతపడినా తెరిపించేందుకు ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే ఆదోనిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, విద్యాసంస్థలు నెలకొల్పేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి మోడీని గద్దెదింపాలంటే కాంగ్రెస్‌కే సాధ్యమని, టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని, ఆ రెండు పార్టీలూ అంతర్గతంగా ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, పద్మ, సిపిఎం నాయకులు పిఎస్.గోపాల్, తిప్పన్న, నాగరాజ్, ముక్కన్న, ఈరన్న, సిపిఐ నాయకులు అజయ్ బాబు, సుదర్శన్, కల్లుబావి రాజు, షేక్షావలీ ఉన్నారు.

రమేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న సిపిఎం నాయకులు

వైసిపి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు పట్టణంలో జరిగిన 38,39,40వ వార్డు మామిదాలపాడు, మునగాలపాడు, మాస మస్జీద్ లకు చెందిన మైనార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనార్టీలకు మంచి చేసిన జగనన్నకు మద్దతుగా ఉండాలని, రానున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 40వార్డు కార్పొరేటర్ విక్రమ్ సింహరెడ్డి, 39వార్డు కార్పొరేటర్ సాంబశివరావు, ఎపిఐడిసి డైరెక్టర్ హనుమంత రెడ్డి, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు అలీ అహ్మద్, ముజమ్మిల్, ఎస్ఆర్‌టి కళ్యాణ్ రెడ్డి, అస్లాం, 400 మంది ముస్లిం కార్యకర్తలు, పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

టిడిపి అభ్యర్థుల విజయానికి కళాకారుల ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు ఎమ్మెల్యే టిజి. భరత్ విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో కళాకారులు కర్నూలు నగరంలో విస్తృత ప్రచారం చేశారు. ఆయన కళాకారులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టిజి.భరత్‌ను ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 13న పోలింగు రోజున ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపైఓటు వేసి గెలిపించాలని కళాకారులు పాటలు, మాటలు, డాన్స్ ల ద్వారా చెప్తుంటే విని ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది అని హనుమంతరావు సోదరి తెలిపారు. ఈ దుర్మార్గం పరిపాలన అంతమొందించాలని మంచి నాయకుడు నారా చంద్రబాబు నాయుడని ముఖ్యమంత్రి చేస్తే మంచి పరిపాలన వస్తుందని ప్రజలకు వివరించారు.

జగన్, బాబులది పదవి వ్యామోహమే

- నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - ప్యాపిలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇద్దరికీ పదవీ వ్యామోహం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యం ఏమాత్రం లేదని, గడిచిన 10 సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం డోన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చానని, ఆదరించి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎన్నికల్లో జగన్ చరిత్ర సృష్టిస్తారు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మూడు ముక్కల కూటమి పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని, కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా ఎన్నికల్లో జగనన్న చరిత్ర సృష్టిస్తారని వైసిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలోని 41వ వార్డులో కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి, రెండవ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ పున్నా శేషయ్య ఆద్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్థన్ రెడ్డి, ఆర్జీఎం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శివరాం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేశామని, ఇంతకు మించిన మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో చేపట్టేందుకు మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డికి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, చెన్న వెంకటేశ్వర్లు, చెన్న శ్రీనివాసులు, గఫూర్, కోట బాల వెంకట సుబ్బయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, రహంతుల్లా, పుసులూరు శ్రీను, వెంకటాద్రి, పబ్బు తులసీకృష్ణ, మోహన్, శేషఫణి, మధుసూదన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

పండ్ల తోటలు పెంపకానికి

రైతులు ముందుకు రావాలి : జడ్పిటిసి

ప్రజాశక్తి - పగిడ్యాల

పండ్ల తోటల పెంపకం చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలని జడ్పిటిసి పుల్యాల దివ్య కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో కవి రాజు మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలకు లోబడి కేవలం సమస్యలపైనే మాట్లాడాలని, రాజకీయంపై చర్చలు జరగకూడదని సభకు హాజరైన వారికి సూచించారు. అనంతరం జెడ్పిటిసి పుల్యాల దివ్య మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతులకు పండ్ల తోటలు పెంపకం చేపట్టుకునేందుకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లక్ష్మాపురం, నెహ్రునగర్, ముచ్చుమర్రి గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నెహ్రు నగర్‌లో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో చేతిపంపులు పని చేయడం లేదని, వీటికి తోడు విద్యుత్తు సరఫరా పూర్తిస్థాయి అంతరాయం ఏర్పడుతుందని, అందువల్లే నీటి సమస్య ఏర్పడుతుందని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని గ్రామ సర్పంచి కూరాకుల రాజేశ్వరి సభ దృష్టికి తీసుకెళ్లారు. చేతి పంపులు మరమ్మత్తులు చేసేందుకు మెకానిక్ లేరని, ప్రైవేటు మెకానిక్‌లు ఒక్కొక్క బోరుకు రూ.6 వేలు అడుగుతున్నారని పంచా యతీ కార్యదర్శులు సమాధానం ఇచ్చారు. ఎంపిపి మండ్ల మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి ఆదేశించారు. ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాలలో వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీఓ మద్దిలేటి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషమ్మ, పంచాయతీ కార్యదర్శులు సమత యశోదర, ఉపేంద్ర రెడ్డి, వీరన్న యాదవ్, సర్పంచులు కూరాకుల రాజేశ్వరి, పిట్టల శేషమ్మ, మండల అధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, ఎంపీటీసీ గోపాల్, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పిటిసి దివ్య

పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో ఆకాల వర్షాల వల్ల నష్టపోయిన పండ్లతోటల రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు వి. సుబ్బారాయుడు, సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 6, 7వ తేదీలలో కురిసిన వడగండ్ల వానాగాలికి జిల్లాలోని మహానంది, రుద్రవరం, పాణ్యం, బేతంచెర్ల, వెలుగోడు, పాములపాడు తదితర మండలాలలో మామిడి, అరటి, బొప్పాయి, నిమ్మ తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. కొమ్మలు విరిగి, చెట్లు పడిపోయాయన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాభావ పరిస్థితి వల్ల మామిడి తోటలకు పది శాతం కూడా దిగుబడి వచ్చిన పరిస్థితి లేదని, ఈ సందర్భంలోనే అకాల వర్షాల వల్ల చెట్లు పూర్తిగా విరిగి పడటమే కాకుండా ఉన్న కాయలు కూడా రాలిపోయాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎన్నికల విధులతో పాటు రైతుల గురించి పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా నష్టపోయిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నష్టపరిహారం ఇవ్వాలని, హార్టికల్చర్ అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మానవత్వ విలువల సంరక్షణే ధ్యేయం

- అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సమాజంలో మానవత్వ విలువలు కను మరుగవుతున్న తరుణంలో వాటిని సజీవంగా కాపాడేందుకు రెడ్‌క్రాస్ ప్రయత్నిస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఈ ఏడాది మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అనే థీమ్‌తో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల అధ్యక్షతన అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకట రమణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, డాక్టర్ శిరీష, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వసుధ రాణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావినూతల దుర్గ ప్రసాద్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్‌లు హాజరయ్యారు. ముందుగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మాత శిశుసంరక్షణ వార్డులో తల్లుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్‌ను ఏర్పాటు చేశారు. రోగులందరికీ పండ్లు, బ్రెడ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి విడిది కేంద్రం, చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను అతిథులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్‌లు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో వారు ఏర్పాటు చేసే కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత మారుతీ కుమార్‌లు మాట్లాడుతూ అంతర్జాతీయ రెడ్ క్రాస్ వేడుకలను ఈ సంవత్సరం మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అనే థీమ్ ద్వారా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, తెలకపల్లి చైతన్య, డిఎఫ్ఓ రాజు నాయక్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, నూర్ బాషా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ, ఆసుపత్రి సూపరింటెండెంట్, రెడ్‌క్రాస్ నిర్వాహకులు

'క్షీరబంధు' పరిహారం అందజేత

ప్రజాశక్తి - వెలుగోడు

మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో గత కొంతకాలం క్రితం ఈడిగ నాగ లక్ష్మమ్మ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆమె కుటుంబానికి క్షీరబంధు పథకం కింద రూ. 50 వేలు విజయ డైరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రఘు స్వామి రెడ్డి బుధవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీలకు పెళ్ళికానుల కింద తన సొంత నిధులతో రూ. 5 వేలు అందజేస్తామని హామీనిచ్చామని తెలిపారు. అందులో భాగంగానే ఎస్సిలకు నేటి వరకు 25 మంది పెళ్లి జంటలకు పెళ్ళికానుక అందజేసినట్లు చెప్పారు. గ్రామంలో సంవత్సరానికి 1200 లీటర్ల పాలు పోసే సభ్యులకు పెళ్ళికానుక కింద విజయ డైరీ సమక్షంలో రూ. 10 వేలు అందజేయనున్నట్లు తెలిపారు.

రూ. 50 వేలు అందజేస్తున్న రఘు స్వామి రెడ్డి

మద్యం తాగి యువకులు భీభత్సం

- బార్‌లో పని చేసే వారిపై దాడి

- రోడ్డుపై యువకుడి గొంతు కోసిన వైనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ప్రతాప్ థియేటర్ వద్ద బుధవారం ఒక యువకున్ని నడిరోడ్డుపై గొంతు కోసిన సంఘటన సంచలనం సృష్టించింది. యువకుడిని వెంటనే స్థానికులు అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాలు.. నంద్యాల పట్టణంలోని ముగ్గురు యువకులు ధర్మ బార్ అండ్ రెస్టారెంట్లో మద్యం తాగి బార్‌లో పని చేస్తున్న వారిపై బీరు బాటిల్తో దాడి చేశారు. ఆ ముగ్గురు యువకులు మద్యం మత్తులో రోడ్డుపైకి హల్‌చల్ చేస్తూ ప్రతాప్ థియేటర్ వద్ద ఉన్న షేక్ బాబా ఫక్రుద్దీన్‌పై బీరు బాటిల్‌తో దాడి చేసి గొంతు కోసి పారిపోయారు. రక్తపు మడుగులో పడి ఉన్న షేక్ బాబా ఫక్రుద్దీన్‌ను స్థానికులు వెంటనే ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్‌కు తరలించారు. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **JAHANGIR AHMED SHAIK**
S/o. Shaik Nazeer Ahmed
resident of H.No. 15/192, Khadakpura Street,
Kurnool, Andhra Pradesh State, Pin code: 518411

Name of Political Party : **SOCIAL DEMOCRATIC PARTY OF INDIA**
Name of Election : **House of the People (Lok Sabha)**
Name of the Constituency : **18 Kurnool Parliament Constituency**

I, **JAHANGIR AHMED SHAIK** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	FIR/Cr. No. 44/2021 of Kurnool I Town P.S., Kurnool.	FIR/Cr. No. 677/2020 of Kurnool III Town	Not Applicable
b)	Case No. with Name of the Court	CC 1493/2022 of Spl. Mobile court, knl	CC 1327/2023	Not Applicable
c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)	171H, 188 IPC	188, 290, 341 r/w 34 IPC	Not Applicable
d)	Brief description of offence	False Allegation of illegal payments in election & disobedience to order promulgated by Public Servent	False Allegation of disobedience to public order, nuisance, wrongul restraint etc.,	Not Applicable

Sd/ JAHANGIR AHMED SHAIK
18 Kurnool Parliament Constituency

FORMAT C-1

Declaration about Criminal Cases

As per Judgment dated 25th Septem ber 2018 of Hon'ble Supreme Court of India in WP.(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: LAKKA KESAVA S/o. Lakka Jayaraju, H. No.30-52-14,Gandi nager, SPY Reddy quaters, NANDYAL Town & District.

Political Party: INDIPENDENT

Name of the Election: GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH

Name of the Constituency: 139- NANDYAL ASSEMBLY CONSTIYUENCY

I LAKKA KESAVA a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

SI. No.	Case No and Dated	Status of the case(s)	sections of the concerned and brief descripti on of off ence (s)
1.	Crime no.173/2023 Allagadda Police station Nandyal district.	No charge sheet filed	u/s225, r/w 34 IPC.

Sd/- LAKKA KESAVA
139- NANDYAL ASSEMBLY CONSTIYUENCY

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **SHAIK MAHAMMAD FAZIL**
H.No. 8/151, Maldar Peta, NANDYAL- 518501.
Name of Political Party : **SOCIAL DEMOCRATIC PARTY OF INDIA**
Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
Name of Constituency : **139 -NANDYAL ASSEMBLY CONSTITUENCY**

I **SHAIK MAHAMMAD FAZIL,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No. and dated	status of case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)
i)	Judicial First Class Magistrate Court, Nandyal	Crime No:25/2019 I-Town P.S. Nandyal & Cc.No: 967/2019	Examination	U/S 341,188 R/W 34 of IPC & occurred on 05.02.2019 at 11:30 Hrs at srinivasa wrongfully restrained the center, Nandyal town and reported in the P.S on the same day at 12:30 Hrs where in th e A1 to A10 were Wrongfully restrained the public also violated the 30 police act.
ii)	Judicial First Class Magistrate Court, Nandyal	Crime No:176/2018 I-Town P.S. Nandyal & Cc.No: 693/2019	Examination	U/S 341,188 R/W 34 of IPC & occurred on 11.12.2018 at 11:10 Hrs at Srinivasa Center, Nandyal town and reported in the P.S on the same day at 12:00Hrs where in the accused I and some others of Members were wrongfully restrained the public also violated the 30 police act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of the Court	Name ofCourt &date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed.
	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- SHAIK MAHAMMAD FAZIL
139-Nandyal Assembly Constituency

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జీ మల్లికార్జున గౌడ్

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తమ్ముని తనయుడు, టిడిపి మండల ఇన్‌ఛార్జీ మల్లికార్జున గౌడ్ తెలిపారు. బుధవారం మండల క్లస్టర్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో చిప్పగిరి, నగరడోనా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మల్లికార్జున గౌడ్ ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ఐదేళ్ల పాలనలో నవరత్నాలు అంటూ నవ మోసాలు చేసిందని విమర్శించారు. గ్రామంలోనూ సరైన రోడ్డు, తాగునీరు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రాకుండా ఉండా లంటే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపిటిసి రజిని, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, సర్పంచి పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు అంపయ్య, తిమ్మయ్య, పాముల సన్నప్ప, మాజీ కన్వీనర్లు కిష్టప్ప, భీమప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్, శ్రీలక్ష్మి, సురేష్, సంగమేష్, సతీష్, మిరపకాయల చంద్ర, శీను, బెల్డోన గోవిందు, పోతురాజు రాముడు, సోమశేఖర్ నాయుడు, దేగులపాడు పోతున్న, ఎల్లంకి నాగరాజు, కర్రి గోవిందు, మేకల రామాంజిని, పులికొండ, బోగేష్, జనార్ధన స్వామి, పురుషోత్తం, నాగిరెడ్డి, ఓబయ్య పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న మల్లికార్జున గౌడ్, నాయకులు

ఎన్‌డిఎ అభ్యర్థి బీవీని గెలిపించాలి

- జనసేన మండల అధ్యక్షులు ఎల్లప్ప

ప్రజాశక్తి - నందవరం

ఎన్‌డిఎ కూటమి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు జన సైనికలు కృషి చేయాలని జనసేన మండల అధ్యక్షులు ఎల్లప్ప కోరారు. బుధవారం దేశాయ్ నెట్‌వర్క్ కార్యాలయం మండల యువ నాయకులు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మండలంలో టిడిపి అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. మండలంలో 15 రోజులుగా టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించామన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు ఇర్ఫాన్, చంద్ర, అంజి, చంటి, బంగారి, బాషా, ఈరన్న పాల్గొన్నారు.

టిడిపికి గ్రామాలాభివృద్ధికి నాంది : టిడిపి

టిడిపికి ఓటు వేసి గ్రామాలాభివృద్ధికి నాంది పలకాలని టిడిపి నాయకులు కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు బండే గురు స్వామి, రఘు మూర్తి, గురురాజ్ దేశాయ్, ఖాసీం వలీ, మాధవ రావు దేశాయ్, వలీ, భార్గవ్, షరీఫ్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న గురురాజ్ దేశాయ్

గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మాట్లాడుతున్న బీవీ

సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గాజులదిన్నె, ఐరన్‌బండ, పెద్దనేలటూరు, కులుమాల, చిన్ననేలటూరు, అల్వాల గ్రామాల్లో 'మన ఊరు, మన బీవీ'లో భాగంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ తిరుగుతూ 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ' ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో అవినీతికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన వైసిపిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త నియోజకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందించిన ఘనత టిడిపిదేనని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో మైనార్టీలకు పెళ్లి కానుక అందించామని, వైసిపి ప్రభుత్వం పెళ్లి కానుకను కూడా రద్దు చేసిందని విమర్శించారు. నాడు చంద్రబాబు నాయుడు హయాంలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చేవారమని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో రంజాన్ తోఫా ఇవ్వకుండా అడ్డుకట్టవేశారని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వస్తే పార్టీలు, కులాలతీతంగా 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేస్తామన్నారు. టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, హనుమంతు, తిరుపతయ్య, బేతాళ బడేసా, రామాంజనేయులు, చంద్రశేఖర్, రంగస్వామి నాయుడు, వెంకటేష్, శ్రీధర్, షేక్షావలీ, పక్రుద్దీన్, డాక్టర్ నూర, మదీనా, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

కాంగ్రెస్ మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ రాజు దొర గెలుపు కోసం ఇండియా వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని గవిగట్టు, బాపులదొడ్డి, పులికనుమ, చిన్నతుంబలం, నాగలాపురం, బసలదొడ్డి గ్రామాల్లో కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో వైసిపి, టిడిపిలు ఎక్కడా అభివృద్ధి చేయలేదన్నారు. గ్రామాల్లో కనీసం తాగునీటి సమస్య, రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను కూడా పరిష్కరించకుండా ఓట్లు అడగడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ రాజు దొర, సిపిఎం నాయకులు తిక్కన్న, రాముడు, హనుమంతు, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, ఆనందరాజు, నాగరాజు, ప్రసాద్, సోహైల్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని దుద్ది గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బుధవారం సర్పంచి ఎండేపల్లి వరలక్ష్మి, వార్డు మెంబర్ మల్లేశ్వరి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి అంజినయ్య, పెద్ద హనుమంతు, అంజినయ్య, శివారెడ్డి, హనుమయ్య, కౌతాళం తిక్కయ్య, రమేష్, ఈశ్వరయ్య, మల్లేష్, సిద్ధయ్య, గుండయ్య, ఈరేష్, కోసిగయ్య, కర్రెప్ప, చార్లెస్, మారెప్ప, లక్ష్మన్న, అంజినయ్య పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - ఆలూరు

గ్రామంలో టిడిపి నాయకుల ప్రచారానికి సహకరిస్తున్నారనే అక్కసుతో టిడిపి కార్యకర్తలపై దాడి చేసిన వైసిపి గుండాలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. ఆదోనిలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను బుధవారం పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. చికిత్సకు అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మళ్లీ బాధిత కార్యకర్తలకు ఫోన్ చేసి పరామర్శించారు. టిడిపి ప్రభంజనాన్ని తట్టుకోలేని వైసిపి ఇలాంటి దాడులకు తెగబడుతోందని, దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ, ఈసీ దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. మనేకుర్తి రాజశేఖర్, అల్లప్ప, దాదావలీ, నారాయణ, పరసప్ప, బాలు ఉన్నారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న తిక్కా రెడ్డి

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011(Public Interest Foundation &ors. V.Union of India &Anr.)

Name and address of Candidate : **Nasyam Mohammed Farook**
s/o Nasyam Mohammed ibrahim Khaleel, Resident of D.No: 2-258, Nasyam street, Nandyal Town, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518 501

Name of Political party: **TELUGU DESAM**

Name of Election: **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH**

Name of the Constituency: **139- NANDYAL ASSEMBLY CONSTIYUENCY**

I Nasyam Mohammed Farook a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

1	2	3	4		5		
SI. NO.	Name of the constituency	Name of candi date	(A) pending criminal cases		(B) Details about cases of conviction for criminal offences		
	139 Nandyal Assembly constitue ncy	Nasyam Moham med Farook	Name of court, case No. & status of the case(s)	Section(s) of the acts conerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
			Nil	Nil	1) Judicial First Class Magistrate for Railways Guntur C.C. 146/2015 29-07-2016	Sec. 174(a) r/w 146 & 147 Railway Act Directed to pay a fine of Rs 500/- in default to undergo imprisonment for two months	Rs 500-00 Paid
			Nil	Nil	2) Judicial First Class Magistrate for Railways Guntur C.C.149/2015 29-07-2016	Sec. 174(a) r/w 146 & 147 Railway Act Directed to pay a fine of Rs 500/- in default undergo to imprisonment for months two	Rs 500-00 Paid
			Nil	Nil	3) Judicial First Class Magistrate for Railways Guntur C.C.151/2015 29-07-2016	Sec. 174(a) r/w 146 & 147 Railway Act Directed to pay a fine of Rs 500/- in default undergo to imprisonment for two months	Rs 500-00 Paid

నేడు సిపిఎం నేత పి. మధు పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎాణ్యం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయి తరుపున ప్రచారం కోసం గురువారం సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి పెనుమల్లి మధు కర్నూలు కు రానున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఆనంద్ బాబు తెలిపారు. పెనుమల్లి మధు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని పెద్దపాడు గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ప్రచారంలో పాల్గొంటారన్నారు. నన్నూరు గ్రామంలో సాయంకాలం 5 గంటల నుండి 6:30 గంటల వరకు, ఉలిందకొండ గ్రామంలో రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ఆయా గ్రామాలలో పర్యటించి గౌస్‌దేశాయ్‌ను గెలిపించాలని ఓటర్లను ప్రచారం చేస్తారని చెప్పారు. ఆయా గ్రామాలలో ఉన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని , ఇండియావేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే డి.గౌస్‌దేశాయ్ పిలుపునిచారు. కర్నూలు నగరంలోని స్థానిక 29వ వార్డు రామచంద్రయ్య నగర్‌లో ఇండియా కుటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ దేశంలో మతోన్మాద కరుడుగట్టిన ప్రజా వ్యతిరేక బిజెపిని ఇంటికి పంపడానికి దానికి అడుగడుగునా మద్దతుగా నిలుస్తున్న, నిరంకుశ వైసిపి, తెలుగుదేశం కూటములను ప్రజలు ఓడించి నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేసే సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్, పార్లమెంటు అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ 2004 ఎన్నికల్లో సిపిఎం ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్ కర్నూలు నగరానికి 32 వేల ఇళ్ల పట్టాలు ఇప్పించారని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేసి నగరంలో 13 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి మంచినీటి సమస్య పరిష్కారం చేశారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఓటు వేసి వేయించి గెలిపిస్తే పాణ్యం అసెంబ్లీని అభివద్ధి చేసి చూపిస్తానని అన్నారు. దుర్మార్గమైన బిజెపిని ఇంటికి పంపడానికి ఇండియా వేదిక ఎంపి అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జి.రామన్న, జివిఎస్.శేషయ్య మాట్లాడారు. సిపిఎం నాయకులు నగేష్ ఏసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

డోన్‌లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సప్తశైల రాజేష్

బుగ్గన గెలుపునకు విస్తృత ప్రచారం

డోన్: రాష్ట్ర ఆర్థిశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గెలుపుకోసం వైసిపి ఆధ్వర్యంలో డోన్‌లో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా డోన్ డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ నాయకత్వంలో ప్రతి గడప గడపకు మన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డోన్‌లో జిల్లా కేంద్రానికి ఉండాల్సిన హంగులన్నీ మంత్రి సమకూర్చారన్నారు. ఆయన గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. రాష్ట్రంలోనే డోన్‌ను మొదటి స్థానంలో నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంత్రిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించారన్నారు. విద్య, వైద్యరంగాలకు , యువతకు ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చి మంత్రి పని చేశారన్నారు. ఈనలె 13న ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో మోడల్ బ్యాలెట్‌రు చూపుతూ ప్రచారం చేశారు. రాజేష్‌తోపాటు కౌన్సిలర్ కటిక వేణు, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, వైసిపి నాయకులు ఆలా శివ సాయి, వంశీ, రాజా సతీష్, గడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా : ఎఎండి ఇంతియాజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక ఎన్‌ఆర్ పేటనందు చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన వైసిపి న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి. ఇంతియాజ్ కర్నూలు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బివై.రామయ్య, కోడుమూరు నియోజవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలుపు సతీష్, కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షులు సత్యనారాయణమ్మ పాల్గొన్నారు. ఎఎండి. ఇంతియాజ్ మాట్లాడుతూ కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని, సమాజంలో న్యాయవాదుల కోసం జగనన్న ఎంతో చేశారని అన్నారు. కర్నూలుకు లోకాయుక్త, నేషనల్ యూనివర్సిటీ, కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించారని అన్నారు. మన కర్నూలును అభివృద్ధి చేసుకోవాలి అంటే కచ్చితంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. న్యాయవాదులు పుల్లారెడ్డి, సువర్ణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

వీరశైవులకు అండగా టిడిపి : టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వీరశైవులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లో నిర్వహించిన వీరశైవుల సమవేశంలో ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. టిజి భరత్ మాట్లాడుతూ వీరశైవులను ఓబీసీల్లో చేర్చేందుకు తమ ప్రభుత్వం వచ్చాక చొరవ తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి కావాలన్నా, హైదరాబాద్ లాంటి రాజధాని కావాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత వైసిపి పనైపోతుందన్నారు. కర్నూలులో వీరశైవులకు ముందుండి సహకారం అందిస్తానని చెప్పారు. శ్రీశైలం పాదయాత్ర వెళ్లే వీరశైవుల కోసం తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ వసతి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. దీంతో పాటు కర్నూలులో వీరశైవుల కోసం కమ్యూనిటీ హాల్ కట్టించేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. నగరంలో బసవేశ్వరస్వామి విగ్రహం తప్పకుండా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఐదేళ్లలో కర్నూలుకు మంచి అభివృద్ధి అందిస్తానని మాటిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. వీరశైవులందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ప్రమాణం చేశారు. వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ శివరాజ్, వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షులు మల్లికార్జునప్ప, ఐక్యవేదికప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, ఉపాధ్యక్షులు వీరశేఖరప్ప, పవన్, మల్లికార్జునయ్య, కుమార్, మహేష్, చంద్రశేఖరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్

ప్రచారం చేస్తున్న జిలానీ బాష

జిలానీ బాష విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో అశోక్ నగర్, బంగారుపేట ఏరియాలో సిపిఐఆధ్వర్యంలో ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ జిలానిబాష విస్తృత ప్రచారం నిర్వహించారు. సిపిఐ రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. అక్కడ ప్రజలు వార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్న షేక్ జిలానీ బాష వార్డులో ఉన్న సమస్యలు ప్రజలు చెప్పుకున్నారు. తమ పార్టీ అధికారంలో వస్తే ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సిపిఐ, సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

అవుకు ప్రజల అభిమానం వెలకట్టలేనిది : బిసి

పజాశక్తి - అవుకు

అవుకు పట్టణ ప్రజల అభిమానం వెలకట్టలేనిదని బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా అవుకు మండలంలోని కోనాపురం, మెట్టుపల్లి, అవుకు, అన్నవరం గ్రామాలలో ఆయన రోడ్ షో నిర్వహించారు. అవుకు పట్టణానికి చేరుకున్న బిసి జనార్ధన్ రెడ్డికి కార్యకర్తలు, అభిమానులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు భారీ గజమాలలను క్రేన్ల ద్వారా వైసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవుకు మండలంలోని కొన్ని గ్రామాలు నేటికీ భయం గుప్పిట్లోనే బతుకుతున్నాయని ,కొన్ని గ్రామాలు ఇప్పటికే కళ్ళు తెరుచుకుని బయటి ప్రపంచాన్ని చూడగలుగుతున్నాయని అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో ప్రజలకు నేడు స్వాతంత్రం వచ్చిందన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రామిరెడ్డి తన సొంత గ్రామాలని చెప్పుకుంటున్నాడు తప్ప ఈ గ్రామాలలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. గతంలో ఈ గ్రామాలలో వైసిపికి అధిక మెజారిటీ వచ్చినప్పటి కూడా, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశానన్నారు. ప్రస్తుతం కాటసాని ఎమ్మెల్యేగా ఉండిఎంత నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి పల్లెను మోడల్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మారాలని, పిల్లల భవిష్యత్తు కోసం టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాటసాని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డిని గెలిపిస్తే ఈసారి మంత్రిగా జనార్ధన్ రెడ్డి బాధ్యతలు చేపడతారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, గూడాల మురళీధర్ రెడ్డి, గుడాల ప్రతాప్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, కాత్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఐ వి ఉగ్రసేనారెడ్డి, కాత్రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మోట్ల రామిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పూలు, మంగళహారతులతో బిసికి స్వాగతంపలుకుతున్న మహిళలు

రైతులను దగా చేసిన వైసిపి ప్రభుత్వం : బిసి ఇందిర

సంజామల: రైతులకు సాగునీరు అందించకుండా వైసిపి అసమర్థ ప్రభుత్వం దగా చేసిందని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి విమర్శించారు. సంజామల మండలంలోని ముదిగేడు, అల్వకొండ గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిసి అభిమానులు పాల్గొన్నారు